
# నవభూమి



## జిల్లా అనుబంధం


22 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


### లాభసాటి పంటల సాగుపై

# రైతులు దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- పత్తి పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి
- పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు
- గుర్రాలపాడులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 21:** రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు. అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు. పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చున్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### యువ పోలీసులు

# సమాజ సేవలో ముందుండాలి

- పోలీసు అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్21 :** పోలీసు అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువ పోలీసులు శాంతి సమాజ స్థాపన కోసం, సమాజ సేవలో ముందుండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం సోమవారం ఘనంగా నివాళు లర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మూడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పెరేడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళు లర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించే సమయంలో.. తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితంగానే అన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలను అంకిత చేశారని అన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25 %ౖ% 27న సైకిల్ ర్యాలీ, 26వ తేదీన రక్తదానం శిభిరం, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 వ తేదీన విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీల అవగాహన కార్యక్రమాలు, 29 వ తేదీన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మీన్) నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ (లా%ౖ%ఆర్డర్) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు, ఏసీపీలు వేంకటేశ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు,రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు,శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు ఉదయ్ కుమార్,బాలకృష్ణ, రమేష్, భానుప్రకాశ్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్ కుమార్, రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్ బాబు, హనుక్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**ఖమ్మం నగరం, నవభూమి, అక్టోబర్21 :** తెలంగాణ ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం ప్రభుత్వ ఐ.టి.ఐ. ఖమ్మంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లో 2024 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ కొరకు %ట్ట్రిజూం://ఈట్.వశ్రీుఖఅస్త్రుఖుఖు.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ను చూడవచ్చునని ప్రభుత్వ ఐ.టి.ఐ., అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), ఖమ్మం ప్రిన్సిపాల్ ఎ శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంభందించి సీట్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సులో 40 సీట్లు, కోర్సు వ్యవధి 1 సంవత్సరం. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సులో 40 సీట్లు,కోర్సు వ్యవధి 1సంవత్సరం. ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులో 20 సీట్లు, కోర్సు వ్యవధి 1 సంవత్సరం. బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) కోర్సులో 24 సీట్లు, కోర్సు వ్యవధి 2సంవత్సరములు. అడ్వాన్స్డ్ సీఎన్జీ మెషినింగ్ టెక్నీషియన్ 24 సీట్లు, కోర్సు వ్యవధి 2 సంవత్సరములు. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు, కోర్సు వ్యవధి 2 సంవత్సరములు. 10 వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎస్ఎస్సి మార్కుల మెమో, తుల ధృవీకరణ పత్రము, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆదార్ కార్డు తో అప్లై చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు తెలిపారు. వివరాలకు 9100852344,7095739332 నెంబర్ల లో సంప్రదించవచ్చని తెలిపారు.

# పిహెచ్‌సికీ బెడ్ వితరణ




**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 21 :** ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం గర్భిణీ స్త్రీ ల కోసం బెడ్ ను వితరణగా అందచేశారు. పెనుబల్లి మండలం యడ్లబంజరు గ్రామానికి చెందిన యడ్ల హర్షిత జన్మదినం సందర్భంగా తన తల్లి పద్మశ్రీ జ్ఞాపకార్థం లంకాసాగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణీ స్త్రీలు కోసం ప్రత్యేకంగా 20 వేల రూపాయల విలువైన బెడ్ ను మెడికల్ ఆఫీసర్ చింతా కిరణ్ కుమార్ కు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రికీ ప్రజలకు ఉపయోగపడే బెడ్ ను అందచేయడం అభినందనియం అని ప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తిగా సహాయం అందచేయాలనీ కోరారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను వైద్య సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.కిరణ్ కుమార్ మరియు డాక్టర్ సౌమ్య, యడ్ల వెంకటేశ్వరావు, యడ్ల నరసింహారావు, బన్నే భద్రయ్య, వనమా సాయి, యడ్ల సుమంత్, రామిశెట్టి మనోహర్ నాయుడు, వైద్య సిబ్బంది బి. నాగేశ్వరరావు బసిర్ రుద్దీన్ , పోలమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేయు అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో

## ప్రియదర్శిని విద్యార్థికి మొదటి స్థానం

**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన బి. కాం (ప్రథమ ) మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా అఖిల్ ను సోమవారం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

- పటిష్టమైన శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యం
- జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఎస్పీ రోహిత్ రాజు











**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ ను ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. 1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు.ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన%శీ%. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యకు ఓ పరిష్కారం

**కొత్తగూడెం-నవభూమి :**'ప్రతీ సమస్యకు ఓ పరిష్కారం ఉంటుంది. దానిని పట్టుకునేందుకు మార్గం తప్పనిసరిగా లభిస్తుంది' అని ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు పేర్కొన్నారు. ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో ఎదురవుతున్న పరిస్థితుల నేపథ్యంలో 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇన్ పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్' అంశంపై కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని అధికారులకు, సిబ్బందికి ఆదివారం అవగాహన కల్పించారు.కొత్తగూడెంలోని పీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమస్య ఎంత పెద్దదైనా సరే.. దానిని పరిష్కరించుకునేందుకు చాలా మార్గాలు ఉంటాయని,




వాటిని ఉపయోగించుకుని ముందుకు సాగాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# విజయవంతమైన వాసవీ క్లబ్ రీజియన్ -7 ప్రాంతీయ సదస్సు






**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 - ఏ, రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సు సోమవారం పట్టణంలోని స్థానిక కళాసి బస్తీలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం నందు ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రీజియన్ సెవెన్ లోని ఇల్లందు, గుండాల, వైరా, మధిర, ఎర్రుపాలెం లకు సంబంధించిన ఏడు క్లబ్బులు పాల్గొన్నాయి. గత పది నెలలుగా వాసవి క్లబ్బులు ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ - 7 చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులలో బెస్ట్ క్లబ్, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, బెస్ట్ సర్వీస్ ప్రోగ్రాం, బెస్ట్ స్క్రాప్ బుక్, బెస్ట్ మ్యాన్ మైలేజ్ కేటగిరీలలో క్లబ్బులకు అవార్డులను అందజేశామన్నారు. వివిధ క్లబ్బుల నుండి సుమారు 150 మంది వాసవి క్లబ్ సభ్యులు ఈ ప్రాంతీయ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ దాచేపల్లి సీతారాం, పరిశీలకులుగా చారుగుళ్ళ శ్రీనివాస్, చిదిరాల లింగయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, ధారా నరసింహారావు, గోళ్ళ రాధాకృష్ణ, మాశెట్టి వరప్రసాద్, రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ, రీజియన్ సెక్రెటరీ తాటిపల్లి సుబ్బారావు, కాన్ఫరెన్స్ చైర్మన్ కండే రమేష్, ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, రామిడి శంకర్, గందే సురేష్, నాగమళ్ళ జయశంకర్, బోనగిరి రమేష్, మేడా రాకేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, మైలవరపు బసవయ్య, నరేంద్రుల అనుబాబు, చందా భద్రం, ఓరుగంటి పవన్, మానాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో 25న మహా పాదయాత్ర



**బూర్గంపాడు అక్టోబర్ 21 నవభూమి** : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25వ తేదీన జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరగబోయే మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని బూర్గంపాడు మాల మహానాడు మండల అధ్యక్షుడు తుమ్మల కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీరణకు వ్యతిరేకిస్తూ జరగబోవు మహా పాదయాత్రకు మండలంలో ఉన్న మాలలు కలిసికట్టుగా వచ్చి మాలల ఆత్మాభిమానంను కాపాడాలని కోరుకుంటున్నాను. పార్టీలకు అతీతంగా మాలలు అందరు పెద్ద ఎత్తున ఈ యొక్క పాద యాత్రను విజయవంతం చేయగలరని విన్నవించుకుంటున్నాను.

# పోలీస్ అమరుల త్యాగాలు మరవలేనివి

■ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
















**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 21:** శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నివాళు లర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మ రణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరుల కుటుంబ సభ్యులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాలు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అమరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితమే అన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పాక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల ప్రధానమైనదన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను నేటి యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారన్నారు. ఆనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25, 27న సైకిల్ ర్యాలీ, 26వ తేదీన రక్తదానం శిభిరం, 27న పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు, 28 న విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు, 29న ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్ ) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజబాబు, ఏసీపీలు వేంకటేశ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు, రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు ఉదయ్ కుమార్, బాలకృష్ణ, రమేష్, భానుప్రకాశ్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్ కుమార్, మురళి, రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్ బాబు, హనుక్, స్వామి, పాల్గొన్నారు.

## చర్లలో శవ పరీక్ష కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ చర్ల మండల కమిటీ




**చర్ల అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నిర్మించిన శవపరీక్ష కేంద్రాన్ని తక్షణమే ఓపెనింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ ఎన్నో ప్రజా పోరాటాల ఫలితంగా చర్ల మండలానికి శవపరీక్ష కేంద్రంన్నీ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. స్పందించి శవపరీక్ష కేంద్రాన్ని నిర్మించినందుకు అధికారులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కానీ శవ పరీక్ష కేంద్రం నిర్మించి ఆరు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ఓపెనింగ్ చేయకపోవడం అనేది సరైన పద్ధతి కాదని వాపోయారు. ప్రభుత్వం వైద్యాధికారులు చర్ల మండలంలోని ప్రజలు శవ పరీక్ష కేంద్రం నిర్వహణలో లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకోవాలని అన్నారు. మరణించిన మృతదేహానికి శవపరీక్ష చేయవలసి వచ్చినప్పుడు చనిపోయిన వ్యక్తి యొక్క మృతదేహాన్ని వాహనంలో వేసుకొని 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి ఒక రోజు మొత్తం అక్కడ ఉంచి పోస్టుమార్టం చేయించి మరణించిన మరుసటి రోజు ఇంటికి తీసుకువచ్చి దహన, ఇతర కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది బంధువులకు అత్యంత వేదన కలిగించేటువంటి విషయం. అంతే కాకుండా చర్ల మండలం పోలీస్ యంత్రాంగానికి కుడా ఎంతో సమస్యగా ఉంటుందనీ అన్నారు. కాబట్టి ఈ పరిస్థితిని వైద్య ఉన్నత అధికారులు అర్థం చేసుకుని తక్షణమే వారం రోజుల్లో ఈ శవ పరీక్ష కేంద్రాన్ని ఓపెనింగ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్, పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, నరసింహ, పార్టీ నాయకులు రేగా ఆంధ్రయ, జములు, గౌర్ల నాగమణి, పురటి సుశీల, గూడపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్‌లో అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** చాతకొండ 6వ బెటాలియన్ నందు అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, అమర వీరుల స్థూపానికి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా గా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో రాత్రి, పగలు శ్రమించి వారి జీవితాలను త్యాగం చేసి సంఘ విద్రోహూ చేతులలో వీర మరణం పొందిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ మనం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ను జరుపుకుంటున్నామన్నారు. అలాగే ఈ సంవత్సరం వీర మరణం పొందిన వారి పేర్లను చదివి గుర్తు చేసుకొని అమర వీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ ఎమ్.డి రషీద్, ఆర్.ఐ లు రామ సత్యనారాయణ, రామ్ బ్రహ్మం, జి.వి రామారావు, శ్యాం ప్రసాద్, ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



### బోనకల్ తహసీల్దార్ కార్యాలయం

# అవినీతి అక్రమాలకు నిలయం

- లక్ష్మణ రేఖ దాటని తహసిల్దార్
- ఓఆర్‌సి ఫైల్ వచ్చిందంటే పండుగే
- మండలంలో భారీగా నకిలీ ఓట్ల నమోదు
- నకిలీ ఓట్లకు నోట్ల వసూలు
- ప్రభుత్వం మారిన ఇంకా మారని అధికారుల పనితీరు




**బోనకల్, నవభూమి, అక్టోబర్ 21:** మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు నిలయంగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయంలో అక్రమాలు యదేచ్ఛగా సాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గత పాలకుల కాలంలో రెవిన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టించిందని ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్న అధికారులు మాత్రం గత పాలకుల అవలంబించిన విధానాలను మర్చిపోకుండా తూచా తప్పకుండా ప్రస్తుతం అమలు చేస్తున్నారు. సామాన్యుడు తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లలేని పరిస్థితి నేడు దాపురించింది. ప్రతి పనికి ఓ రేటు చొప్పున ఓ లక్ష్మణ రేఖ దాటని తహసీల్దార్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, ఓ ఆర్ సి ఫైలు, కొత్త ఓట్ల నమోదు వచ్చిందంటే వీళ్లకు పండగల మారింది. గ్రామాల్లో రెవిన్యూ సమస్యతో ధరణి లోపాల వలన రిజిస్ట్రేషన్ కానీ భూములు వీరి దృష్టికి వచ్చాయంటే బాధితులు లక్షల్లో డబ్బులు మట్ట చెప్పనిదే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగదు. వారి భూములు గత కొన్ని సంవత్సరాలుగా వారి తాతల తండ్రుల పేర్ల మీద ఉన్నప్పటికీ వారు మరణిస్తే మాత్రం సాధారణంగా జరగాల్సిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ వీరి చేతుల్లోకి వెళ్లిందంటే అమ్యామ్యాలు ముట్టనిదే పని జరగదు. వీరికి ప్రతి గ్రామంలో కొందరు దళారులు ఏర్పాటు చేసుకొని వారి ద్వారా ప్రక్రియను కొనసాగిస్తారు. సాధారణ ఫీజుతో ఆన్ లైన్లో సాగాల్సిన ప్రక్రియలను వీరిని కలవకుండా చేసుకోవాలంటే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. గ్రామాల్లో రికార్డులలో మిగిలిన భూములను గుర్తించి వారికి సంబంధించిన వాళ్ళతో ప్యాకేజీ మాట్లాడుకొని వారి పేరు మీద భూ బదలాయింపులు చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రతి గ్రామంలో సుమారు 50 పైచిలుకు నకిలీ ఓట్లను ఎటువంటి ఆధారాలు లేకుండా నమోదు చేశారని ఆరోపణలు ఉన్నాయి. రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఈ నకిలీ ఓట్లే గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాలను ఎన్నుకునే గీటురాయిగా మారనున్నాయి. అధికార పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం రెవెన్యూ కార్యాలయంలో పైసలు ముట్ట జప్పనిదే పనులు కాని సందర్భాలు కో కొల్లలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టిసారించి తహసిల్దార్ కార్యాలయం లో అక్రమాలపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### నేటి దిశ సమావేశానికి

# అధికారులు నివేదికలతో రావాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నేడు జరగనున్న దిశ కమిటీ సమావేశానికి సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్21:** నేడు (మంగళవారం) జరగనున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చితమైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, ఖర్చు పెట్టిన నిధులు, చెల్లింపులకు సంబంధించి నమోదుచేసిన మొత్తం, మిగులు నిధుల వివరాలు చూపాలన్నారు. సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్యం తదితర అంశాల వారిగా, కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై, పథకాల మార్గదర్శకాలపై శాఖాధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. శాఖలలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, లక్ష్యం, సాధించిన ప్రగతి, సమస్యలు ఉంటే వివరాలు సుమర్పించాలన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు. తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు, రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం, అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్ధిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల ఎంపిక కమిటీలతో గొడవలకు దారి తీస్తుంది

## బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ శివకుమార్ తడికల



**చర్ల అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి, :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీ స్థాయిలో ఎంపిక కమిటీలను ఏర్పాటు చేయ తలపెట్టడం ప్రయోజనం శూన్యమని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలోని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం పూర్తిగా విఫల మయ్యిందని, మ్యానిఫెస్టో అమలు చేయక పోగా కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాల ఎంపిక కమిటీల పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీల పరిధిలో కొందరిని ఎంపిక చేయడానికి తీసుకున్న నిర్ణయం ఫలితాలు ఇవ్వక పోగా గ్రామ స్థాయిలో గంధర గోళానికి, గొడవలకు కారణం అవుతుందని దుయ్యబట్టారు. అధికార పార్టీ కార్యకర్తలను, నాయకులను కమిటీలలో తీసుకునే అవకాశం ఎక్కువగా ఊంటుంది కనుక సంక్షేమ పథకాల ఎంఫిక పారదర్శకంగా ఉండదని, దాని మూలంగా అనేక గొడవలు తలెత్తుతాయని, తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. సమగ్ర సర్వే ద్వారా, వివిద సర్వేల ద్వారా రెవిన్యూ, పంచాయితీ అధికారుల దగ్గిర ఇదివరకే అర్హుల సమాచారం ఉందని దాన్ని బట్టి అర్హుల ఎంపిక అధికారుల ద్వారా చేస్తే సరిపోతుందని, రాజకీయ నాయకుల ప్రమేయం అవసరం లేదని అన్నారు. ఒక వేళ ప్రభుత్వం పథకం అమలులో జాప్యం చేసినా, పథకం చేలేక పోయినా పథకాల ఎంపిక అర్హత లభించని వారినుండి కమిటీల్లో ఉండేవారు. విమర్శలు, దాడులు ఎదుర్కోవలసి న ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని అన్నారు. ఎంపికలో పారదర్శకత ఉండేలా అధికారులను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రాచబండ్ల కోయగుడెంలో వ్యక్తి దారుణ హత్య

**జూలూరుపాడు,అక్టోబర్ 21(నవ భూమి ప్రతినిధి) :** మండల పరిధిలోని బేతాళ పాడు గ్రామ పంచాయతి శివారు రాచబండ్ల కోయగూడెంలో వ్యక్తి దారుణంగా హత్య గావింప బడ్డారు.వివరాలలోకి వెళితే మంగళ వారం గ్రామ సమీపంలోని చెక్ డాంలో వ్యక్తి మృత దేహం వున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి జూలూరుపాడు సి ఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రాణా ప్రతాప్ చేరుకొని గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని చెక్ డాం నుంచి బయటకు తీయించారు.మృతుడు గ్రామానికి చెందిన కుంజా బిక్షం గా గుర్తించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపి పోలీసులు విచారణ చేపట్టారు.అనుమానితులుగా కుంజ ప్రవీణ్, మల్కం గంగులు ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.కేసు నమోదు చేసి ఈ సంఘటనను అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ వెల్లడించారు.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్












**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 21:** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన కె. దుర్గ తన భర్త మరణించారని, తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల ఎంపిడిఓకు ఎండార్స్ చేస్తూ, విచారణ చేసి అర్హత మేరకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో రామన్నపేట కాలనీ వాసులు 60వ డివిజన్ లో వరదల కారణంగా ఇండ్లు పూర్తిగా మునిగి పోయాయని, సర్వే పూర్తయినప్పటికీ తమకు ప్రభుత్వ సహాయం అందలేదని దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ కు ఎండార్స్ చేస్తూ, చర్యలు తీసుకోవాలని తలారి సుగుణమ్మ, తన భర్త చనిపోయారని తనకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల 35 కిలోల బియ్యం వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని, పరిశీలించి తగుచర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# సుబాబుల్ లోడు.. వస్తోందంటే దడ



**'మధిర-నవభూమి :** వివిధ ప్రాంతాల్లోని పేపర్ మిల్లులకు సుబాబుల్ లోడు లారీలు మధిర మీదుగా నిత్యం వెళ్తుంటాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ, చందర్లపాడు, వీరులపాడు మండలాలతో పాటు మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని పలు గ్రామాల నుంచి వచ్చే పలు లారీలు అధిక లోడుతో.. అతివేగంగా వెళ్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని ఘటనల్లో ఆగి ఉన్న సుబాబుల్ లోడు వాహనాలను ఢీకొని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇరువైపులా పొడచుకు వచ్చేలా ఉండే కర్రలు తగిలి పాదచారులు గాయాలపాలయ్యే ఘటనలు అనేకం ఉన్నాయి. లోడు వాహనాలు మోటారు వాహన చట్టం నిబంధనలు పాటించటం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రవాణా, పోలీసు శాఖ అధికారులు స్పందించి సుబాబుల్ లోడు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.'మధిర మీదుగా రోజుకు 20కు పైగానే సుబాబుల్ లోడు లారీలు ప్రయాణిస్తున్నాయి. కర్రలను లారీలో పేర్చి మోకులతో సరిగా కట్టకపోవడం వల్ల తరచూ అవి జారి రోడ్డుపై పడుతున్నాయి. పోలీసులు, మోటారు వాహన తనిఖీ అధికారులు వాహన తనిఖీలు చేపట్టాలి. వాహన ప్రమాదాలు జరగకుండా చూడాలి'.పి.సాంబశివరావు, స్థానికుడు 'లారీలపై సుబాబుల్ కర్రలను నిబంధనల మేరకు సూచించిన ఎత్తులోనే లోడ్ చేయాలి. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించినా, అతివేగంతో వెళ్లినా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం' అని వైరా ఎంవీఐ వరప్రసాద్ 'న్యూస్‌టుడే'తో అన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించాలి

### ఐటిడిఏ పిఓ రాహుల్



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను విద్యార్థులను డివిజన్ స్థాయి, జోనల్ స్థాయి క్రీడలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను స్టేట్ లెవెల్ క్రీడలలో పాల్గొని మెడల్స్ సాధించేలా సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, పిడి, పి ఈ టి లు సలహాలు సూచనలు ఇస్తూ ఇప్పటి నుండే వారికి ప్రత్యేక శిక్షణ తర్ఫీదు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాల ఆన్లైన్ చేయించుట కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనా దారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా అందించుట కొరకు, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం గా పనిచేయుటకు ఉద్యోగ భృతి ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని, గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, ఎస్ డి సి రవీంద్రనాథ్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి మనిధర్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, హెచ్ ఈ ఓ లింగా నాయక్, జీసిసి మేనేజర్ జయరాజ్, ఏవో నరేందర్, ఎస్టీఆర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఎంపి హెచ్ డబ్ల్యు ట్రైనింగ్ స్కూల్లో

### అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోండి

### ఐటిడిఏ పిఓ రాహుల్



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలో ప్రభుత్వ గిరిజన ఎం పి హెచ్ డబ్ల్యు ట్రైనింగ్ స్కూల్లో 2024 - 2026 రెండు సంవత్సరం ల మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మహిళల శిక్షణ కోర్సు కొరకు మొదటి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తము ఇంటర్మీడియట్ ఏ గ్రూపు వారైనా 17 సంవత్సరంల నుండి ఆపైన సంవత్సరంల వయసుగల అవివాహిత, వితంతు, విడాకులు పొందిన గిరిజన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు %ట్ట్రజూ://ఎష్టటఫ్:వశ్రీఖఅస్త్రుఖఉ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నుండి ఈనెల 16 నుండి 25 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల డౌన్లోడ్ చేసుకొనుటకు రూ.2 లక్షల మాత్రమే ది కమీషనర్, ఆఫీస్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, టిఎస్ హైదరాబాద్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవాలని, దీనితోపాటు సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్ గిరిజనఎంపీహెచ్ డబ్ల్యు (ఫిమేల్ ) ట్రైనింగ్ స్కూల్, భద్రాచలం కార్యాలయంనకు ఈనెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని ఆయన కోరుతూ, మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9490 370905, 99633 15325, 95 33966537 ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

### సమర్థవంతంగా విధుల నిర్వహణకు

# క్షేత్ర స్థాయి అనుభవం అవసరం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్
- సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్






**ఖమ్మం కలెక్టరేట్,నవభూమి, అక్టోబర్ 21 :** క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా ఉద్యమాల జిల్లా అని, చారిత్రకంగా ప్రాముఖ్యం కలిగిన జిల్లా అని అన్నారు. విప్లవ పోరాటాలకు, రాజకీయ చైతన్యానికి ప్రతీక ఖమ్మం జిల్లా అని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రాంతం, గిరిజన ప్రాంతం కలిగి, సుమారు 27 లక్షల జనాభా కలిగి, భిన్న సంస్కృతుల కలబోత ఖమ్మం జిల్లా అని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇద్దరు కేబినెట్ మంత్రులు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు చైతన్య వంతులని, అభివృద్ధి లో ముందుకు సాగుతున్న జిల్లా అని ఆయన తెలిపారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. జిల్లాకు వచ్చిన అధికారులు 4 బృందాలుగా జిల్లాలోని తిరుమలాయపాలెం, కామేపల్లి, సింగరేణి, ఏన్కూరు మండలాల్లో కేటాయించిన గ్రామాల్లో ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజులపాటు పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులు, ప్రభుత్వ సంస్థల పనితీరు, ప్రభుత్వ పథకాల లబ్ధి పై పరిశీలిస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ ఆర్ డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజన అవస్థలు



**ఖమ్మం-నవభూమి :** ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో సర్వజనాసుపత్రిగా రూపాంతరం చెందింది.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు మహబూబాబాద్, సూర్యాపేట తదితర ప్రాంతాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తుంటారు. పలు విభాగాల్లో అవార్డులు, రివార్డులూ అందుకుంది. నేడు సదుపాయాలు కొరవడి సతమతమవుతోంది. నిపుణుల కొరత, పని చేయని పరికరాలు, ఆర్థిక ఇబ్బందులతో కునారిల్లుతోంది. పేదలు వైద్యమందక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది.పడకేసిన పరికరాలు ఇటీవల సీటీ స్కానింగ్ యంత్రానికి విద్యుత్తు సరఫరా చేసే వైరు కాలిపోయి సేవలు నిలిపివేశారు. కొత్త తీగకు రూ.3.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా. నిధుల లేక అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఎక్స్రే విభాగంలో కంప్యూటెడ్ రేడియోగ్రఫీ(సీఆర్) పరికరం పని చేయడం లేదు. ఇది ఎక్స్రే చిత్రాలను నాణ్యమైన డిజిటల్ ఫార్మాట్లోకి మారుస్తుంది. సాంకేతిక సమస్యలతో ఎక్స్రే సేవలు నిలిచిపోయాయి. ప్రతిరోజు 200లకు పైగా ఎక్స్రేలు తీస్తారు. నిపుణుడు అందుబాటులో లేకపోవడంతో మరమ్మతులు చేయడంలో జాప్యం జరుగుతోంది. ప్రత్యామ్నాయంగా పరికరాలను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నా రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆన్లైన్ సేవలు ఆలస్యం.ఆస్పత్రిలో ఓపీ నమోదు నుంచి వ్యాధి నిర్ధారణ పరీక్షల నివేదికల జారీ వరకు ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. సాఫ్ట్వేర్ సమస్యలు, సర్వర్లు మొరాయించడం, ప్రింటర్లు పని చేయకపోవడం, సిబ్బంది కొరత కారణంగా ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. ఓపీ నమోదు చీటీల కోసం గంటల తరబడి బారులుదీరాల్సిన పరిస్థితి. అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులు వేచి ఉండలేక నీరసించిపోతున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల నివేదికలు సకాలంలో అందడం లేదు. నిర్దిష్ట సమయంలో నివేదికలు అందక వైద్య నిర్ణయాలు తీసుకోవడం ఆలస్యమవుతోంది.ఉష్ణోగ్రత నియంత్రణ అస్తవ్యస్తం ఐసీయూ(ఇంటెన్సివ్ కేర్ యూనిట్)లో ఏసీలు పని చేయడం లేదు. ప్రాణాపాయ స్థితిలో రోగులకు ఇక్కడ చికిత్సలు అందిస్తారు. రోగుల ఆరోగ్యం నిలకడగా ఉండేందుకు శీతల వాతావరణం అవసరం. ఏసీలు మరమ్మతులకు గురి కావడంతో రోగుల ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. అధిక ఉష్ణోగ్రతలు శరీర వేడిని పెంచడంతో ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి. బ్యాక్టీరియా, వైరస్లు వేగంగా వ్యాపిస్తాయి. ఇన్ఫెక్షన్ల తీవ్రత పెరిగే ప్రమాదం ఉంది. రోగులు, సిబ్బంది దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు.రేడియాలజిస్టుల కొరత. పలు విభాగాల్లో పరికరాలున్నా రేడియాలజిస్టులు లేక పరీక్షలు చేయడం లేదు. గర్భధారణ శిశువు ఎదుగుదల నిర్ధారణకు 18, 23 వారాల్లో టిఫా పరీక్షలు చేయాలి. రెండు పరికరాలున్నా నిపుణులు లేరు. పలుమార్లు నోటిఫికేషన్ జారీ చేసినా ఎవరూ రావడం లేదు. ప్రభుత్వం రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయడం లేదు.ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్కుమార్ను వివరణ కోరగా పరికరాల మరమ్మతులకు టెక్నీషియన్లు బయట నుంచి రావాల్సి ఉందని.. ఆర్థిక అవసరాలు, నిపుణుల నియామకం అంశాలను ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. అత్యవసర రోగులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

# అయోడిన్ ఉన్న ఉప్పునే వాడాలి



**టేకులపల్లి అక్టోబర్ 21 నవభూమి ప్రతినిది;:** ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినం సందర్భంగా అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలపై సోమవారం కోయగూడెం ఆశ్రమ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుకృత హాజరై మాట్లాడుతూ, అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం, మృత శిశువు జననం, పిండం అభివృద్ధి లోపం, బుద్ధిమాంద్యం గల పిల్లలు జన్మించడం, తక్కువ మానసిక శారీరక పెరుగుదల గాయిటర్ వ్యాధి నేర్చుకునే సామర్థ్యం తక్కువగా ఉండడం వల్ల చదువులో ఆటల్లో వెనుకబడిపోవడం పుట్టుకతో చెవుడు, మూగతనం, మరుగుజ్జుతనం కండరాలు బిగుసుకుపోవడం, తెలివి తక్కువగా ఉండడం లాంటి లక్షణాలు ఉంటాయని వీటన్నింటి నివారణకు శక్తి, మేధస్సు వికాసానికి అయోడిన్ ఉప్పునే తప్పనిసరిగా వాడాలని కోరారు. గ్రామాలలోని ప్రతి ఇంటిని ప్రతి పాఠశాల, హోటళ్లను సందర్శించి వారు వాడే ఉప్పులో అయోడిన్ ఉందో లేదో తప్పనిసరిగా పరీక్షించాలని, ప్రతి ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు లోగో ఉండాలని, అయోడిన్ ఉప్పు తయారీ దగ్గర నుండి ఆరు నెలల లోపు ఆ ఉప్పుని ఉపయోగించాలని, అయోడిన్ ఉప్పుని భద్రపరిచిన డబ్బా మూత గట్టిగా బిగించాలని, అయోడిన్ ఆవశ్యకత ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలను కోరారు. ఆశ్రమ పాఠశాలలో వంటకు ఉపయోగిస్తున్న ఉప్పును ఈ సందర్భంగా పరీక్షించి సరైన స్థాయిలో అయోడిన్ ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, అసాంక్రమిక వ్యాధుల జిల్లా అధికారి డాక్టర్ మధు వరుణ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగబండి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు అమర్సింగ్, ఉపాధ్యాయులు కిషోర్ సింగ్, నాగేశ్వరరావు, తారాబాయి, రమాదేవి, మంగమ్మ, లక్ష్మీనారాయణ, మోతిలాల్, రాంబాబు, వెంకటేశ్వర్లు, బాలరాజు, జానకి, పగిడిద్దరాజు, వైద్య సిబ్బంది రమణకుమారి, వెంకటరమణ, సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేఓసి బొగ్గు టిప్పర్ డ్రైవర్ల, క్లీనర్ల సమ్మె

**టేకులపల్లి అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి సింగరేణి కెఓసి నుండి, బిపిఎల్, నవభారత్, కొత్తగూడెం ఆర్ సి హెచ్ పి, టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచాలని, పది నెలల కింద నోటీస్ ఇచ్చిన, సమ్మె నోటీస్ ఇచ్చిన వాయిదా పడుతూ వచ్చిందన్నారు నాయకులు. సోమవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్నలు టిప్పర్ డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేకులపల్లి టిప్పర్ కార్యాలయంలో డ్రైవర్ల వేతనాల కోసం మధ్యాహ్నం చర్చలకు యాజమానులే ఆహ్వానించారని, తిరిగి చర్చలకు రాకుండా తాత్సారం చేస్తూ 28వ తారీకు నాడు చర్చలు జరపాలని ఫోన్లో మాట్లాడటం వలన డ్రైవర్లు ఈరోజు నుండి నిరవధికంగా సమ్మెలోకి వెళ్తున్నారని అన్నారు. ఇప్పటికైనా టిప్పర్ యాజమానులు అసోసియేషన్, ఇది నిరవధిక సమ్మెగా మారకముందే పిలిచి చర్చలు జరిపి ఒప్పందం చేయాలని గత పదకొండు నెలలుగా ఓపికతో ఎన్ని వాయిదాలు పెట్టినా సమ్మెకు వెళ్లకుండా సామరస్యంగా చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని యూనియన్ నాయకత్వం ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన చివరికి టిప్పర్ అసోసియేషన్ వాళ్లు సమ్మెకు పోయే విధంగా చేస్తున్నారని చెప్పారు. ఇది మంచిది కాదని వారికి విజ్ఞప్తి చేశారు. డ్రైవర్ల వేతనాలు పెంచేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమ్మెలో మోటార్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మధార్, చింటూ, రాజేష్, చంటి, వీరభద్రం, రమేష్ బాబు, నరసింహారావు, రాజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## భావి తరాలకు మెరుగైన విద్య

# అందించేందుకు పటిష్ట చర్యలు

- ◆ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ◆ బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 21:** ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే భావితరాల పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్దుల నమోదు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ ప్రజల ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పిల్లలను ప్రైవేటు బడులకు పంపడానికి గల కారణాలను పరిశీలించామని, ప్రభుత్వ పాఠశాలలపై పూర్వ నమ్మకం కల్పించే దిశగా జిల్లాలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, టీచర్లు బడులకు రాని పిల్లలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తున్నామని, రుతుచక్రం సమయంలో ఆడపిల్లలు పాఠశాలలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల కనీస విద్యా ప్రమాణాలు పరీక్షించి వాటిని క్రమ పద్ధతిలో మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టామని, ప్రభుత్వ టీచర్ల హాజరు ప్రతి రోజూ చెక్ చేస్తున్నామని, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యేలా బోధించేందుకు బెస్ట్ టీ.ఎల్.ఎం. ను అనుసరిస్తున్నామని, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపేందుకు, పిల్లల చదువులో తల్లి దండ్రులను భాగస్వామ్యం చేసేందుకు ప్రతి నెలా మూడవ శనివారం సమర్థవంతంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, ప్రతి రోజూ పిల్లలు పాఠశాలల్లో నేర్చుకున్న విషయాలు, హోం వర్క్ మొదలగు వివరాలు పేరెంట్స్ వాట్సాప్ నెంబర్లకు పంపుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం పెంచేందుకు 15 పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు కంప్యూటర్ విద్య అందడం చాలా సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెండు పాఠశాలల ల్యాబ్ లను దత్తత తీసుకోవడం వల్ల 800 పైగా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెండు పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, కోడింగ్ బేసిక్స్ వంటివి నేర్పించాలని, పిల్లలతో ఒక ఇంటరాక్టివ్ సెషన్ పెట్టి, పిల్లల్లో ధైర్యం, నమ్మకం నింపాలని, వారికి స్ఫూర్తి ప్రధాతలుగా నిలవాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వేస్తున్న ఈ ముందడుగు రేపటి తరాల పురోగతికి కీలకంగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ పాడిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ఎందరో బాల, బాలికలకు కంప్యూటర్ శిక్షణ అందించామని, పాఠ్యాంశాలు ప్రణాళికల ద్వారా కంప్యూటర్స్ శిక్షణ మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సు, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, యోగ వంటి వ్యక్తిత్వ వికాసంతమైన విషయాలను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నేర్పిస్తున్నామని, ఇప్పటికే 15 పాఠశాల ల్లోని 5 వేల మందికి పైగా విద్యార్థుల జీవితాలను వికసింపచేయడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 800 పైగా విద్యార్థులకు సహాయపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులు మాధవి పాడిశెట్టి, మరియెన్ పాలి, వంశీ కంచం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పత్తి మార్కెట్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలి

- ◆ పత్తి పంటకు పదివేలు గిట్టుబాటు ధర కల్పించాలి
- ◆ సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు

**జూలూరుపాడు,అక్టోబర్ 21(నవ భూమి ప్రతినిధి) :** మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ యార్డ్ ను నిర్మించాలని, పత్తి పంటకు పదివేలు రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సి పి ఐ పార్టీ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్ర బాబు మాట్లాడుతూ పత్తి మండల కేంద్రంలో పత్తి ఉప మార్కెట్ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు, అమ్మకం ద్వారా అత్యధిక ఆదాయం వస్తుందని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆక్షేపించారు. అకాల వర్షాలకు పత్తి తడిసి వ్యాపారులు నష్టపోతున్నారని ఎర్రటి ఎండలో కార్మికులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని తక్షణమే మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయక పోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమస్యను కొత్తగూడెం శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నట్లు తెలిపారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పత్తి పంటకు పదివేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి గిట్టుబాటు ధరలేక రైతులు అవస్థలు పడుతున్నారని,ఇటీవల వర్షాలకు పత్తి రైతులు దారుణంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిట్టుబాటు ధర పదివేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా,సిపిఐ నాయకులు ఎల్లంకి మధు,గార్ల పాటి వీరభద్రం,చాంద్ పాషా,తూము కోటయ్య, సొసైటీ డైరెక్టర్ కాళోజీ రజిని పోనే కంటి వెంకటేశ్వర్లు,వల్లమల సామేలు,సిరిపురపు వెంకటేశ్వర్లు,చిమటా ముత్తయ్య,కొండా వీరయ్య, కంచర్ల రాజు,నిమ్మటూరి లచ్చయ్య,పాలేపు ప్రభాకర్,పత్తిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# దిశ కమిటీ సభ్యులుగా నియమించబడిన మాజీ జీఎం పర్సనల్ అందెల ఆనందరావుకు

### ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో సన్మానం



**రుద్రంపూర్ అక్టోబర్ 21 నవభూమి :** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఆఫీస్ నందు సన్మానించడం జరిగినది. సింగరేణి కాలరీస్ లో సుదీర్ఘకాలం జనరల్ మేనేజర్ గా సేవలందించిన ఆనంద రావు కి పార్లమెంట్ స్థాయి దిశా కమిటీ మెంబెర్ గా నియమించబడినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబరం శుభాకాంక్షలు తెలపడం జరిగినది. దిశా కమిటీ మెంబెర్ గా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి కి ఆనందరావు ధన్యవాదములు తెలపడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, కార్పొరేట్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితంబరం రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు చీకటి కార్తీక్, విప్లవ్ రెడ్డి, బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, మహేష్, సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐలో విలీన సభకు సహకరించిన వారికి అభినందనలు

### జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయు సిఐ) లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్టియు విలీన సభ హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతంగా జరిగిందని సోమవారం చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) భవనంలో టీయుసిఐ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలైన మణుగూరు, కొత్తగూడెం పాల్వంచ, ఇల్లందు, బూర్గంపాడు, జూలూరుపాడు, గుండాల, ఆళ్లపల్లి, తదితర మండలాల్లో ఈసభ ప్రచారం కోసం పోస్టర్లు కరపత్రాలు వాల్ రైటింగు గ్రూప్ మీటింగు ప్రదర్శనలు విస్తృతంగా జరిగాయని అన్నారు. ఈసభ ప్రచారానికి, విజయవంతానికి, సహకారాన్ని అందించిన వారందరికీ కూడా టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకమిటి, ఇల్లందు ఏరియా కమిటీ, తరఫున అభినందనలు తెలియజేస్తున్నమన్నారు. ఈసమావేశంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కునూరి, వీరన్న, సహాయ కార్యదర్శి వేముల గురునాథం, కోశాధికారి శ్రీరామోజి శేషయ్య, బోస్, కొత్తపల్లి రఘు, బోల్ల సీతారాములు చంటి పాల్గొన్నారు







### ఆటో డ్రైవర్లు మెరుగైన జీవనం

# పొందేందుకు తోడ్పాటు అందిస్తాం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డ్రైవర్లకు రూ.5 లక్షల బీమా కల్పించేందుకు చర్యలు
- ఆటో యూనియన్ నాయకులతో సమావేశమైన జిల్లా కలెక్టర్





**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 21:** ఖమ్మం నగరంలోని ఆటో డ్రైవర్లు మెరుగైన జీవనం పొందేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో యూనియన్ నాయకులతో, ఆటో డ్రైవర్ల ఆరోగ్యం, ఇన్స్యూరెన్స్, అడ్డాల వద్ద సౌకర్యాలు, ఇతర సమస్యలు, అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ 15న బస్టాండ్ కూడలి ప్రాంతంలో ఆటో డ్రైవర్లను జిల్లా కలెక్టర్ కలిసి వివరాలు తెలుసుకొని ఆటో యూనియన్ నాయకులను పిలిచి చర్చిస్తానని తెలిపిన విషయం విధితమే. దీని ప్రకారం సోమవారం కలెక్టరేట్ లో సమావేశమైన ఆటో యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పొరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, వాటి నిర్వహణ బాధ్యతలు యూనియన్లు స్వీకరించాలని తెలిపారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లు అందరికీ 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. భీమా చేయడంతో పాటు ప్రతి సంవత్సరం వాయిదా సకాలంలో చెల్లించడం కీలకమని, డ్రైవర్లు 500 రూపాయల బీమా తప్పనిసరిగా చెల్లించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, దీనిపై డ్రైవర్లతో చర్చించి ఆటో డ్రైవర్ సంఘాలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆటో డ్రైవర్లకు త్వరలో హెల్త్ క్యాంప్ నిర్వహించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి డ్రైవర్ల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని, ఆటో డ్రైవర్లలో అర్హులకు రేషన్ కార్డు జారీ చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు ఎన్. నరేష్ మోహన్, సి.ఐ.టి.యు. ప్రతినిధి జిల్లా ఉపేందర్, ఐ.ఎఫ్.టి.యు. ప్రతినిధి శ్రీను, ఏఐటీయూసీ ప్రతినిధి మోహన్ రావు, పాల్వంచ కృష్ణ, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

### యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు

# దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ప్రణాళికాబద్ధంగా ఓటరు జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ
- ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ
- ఓటర్ జాబితా రూపకల్పనపై జిల్లా కలెక్టర్‌లకు విసి ద్వారా సమీక్షించిన సీఈఓ

**ఖమ్మం,కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్21:** ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు, దరఖాస్తుల విచారణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ -2025 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ, ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు చేపట్టుటకు ప్రణాళికలు తయారు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, మార్కెట్ మొదలగు ప్రాంతాలలో ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని, అవసరమైన పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎలెక్షన్ డి.టి. అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత



**కొత్తగూడెం (భద్రాచలం ) అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశం మేరకు ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుంకరి రమేష్ భద్రాచలంలోని కూనవరం రోడ్డులో చెక్ పోస్ట్ వద్ద సోమవారం జరిపిన వాహనాల తనిఖీలలో ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ సీలేరు నుండి ఇల్లందుకు తరలిస్తున్న 4.5 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. నిందితులు మనోజ్, అజారుద్దీన్ లను అదుపులోకి తీసుకున్నారు. ఒక పల్సర్ బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్ వెంకట్, విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## మండల విద్యాశాఖ అధికారికి హెచ్ఎంల సన్మానం



**జూలూరుపాడు,అక్టోబర్ 21(నవభూమి ప్రతినిధి) :** ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పడమట నర్సాపురం ప్రధాన ఉపాధ్యాయులు బానోత్ జుంకీలాల్ ను మంగళ వారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జూలురుపాడు లక్ష్మీ నరసయ్య, పాపకొల్లు మీరా సాహెబ్,గుండెపూడి మంగవేణి,కాకర్ల సంజీవ రావు,పడమట నర్సాపురం గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల సుభద్రమ్మ,కస్తూరి బా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభలకు తరలివెళ్లిన మహిళలు

**కారేపల్లి, నవభూమి,అక్టోబర్21 :** కొత్తగూడెంలో జరుగుతున్న ఐద్వా 4వ రాష్ట్ర మహాసభలకు సోమవారం కారేపల్లి మండలం నుండి మహిళలు తరలి వెళ్ళారు. మహిళలు తలో కొంత పైకం జమ చేసుకోని వాహనాలలో తరలిరారు. వాహన ర్యాలీని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొవటానికి ఐద్వా మహాసభలలో చర్చిటం జరుగుతుందన్నారు. వివక్షత, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిత్యకృత్యమైనాయన్నారు. దాడులకు దిగిన వారికి శిక్షలు పడటంలో జాప్యంతోనే మరిన్ని దాడులకు మహిళలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ శక్తిని పునరుత్తేజం చేసే దిశగా ఐద్వా రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు సూరబాక ధనమ్మ, నాయకురాళ్లు మేకల స్వరూప, వరలక్ష్మి, మల్లమ్మ తదితరులు ఉన్నారు.



# 2349 మంది బదిలీ వర్కర్లకు శుభవార్త

- ◆ జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ
- ◆ సీఎండీ బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ
- ◆ కార్మికుల హర్షం



**కొత్తగూడెం అక్టోబరు 21 నవభూమి ప్రతినిది,:** సింగరేణి లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ సింగరేణి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్తర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చు. శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది...జనరల్ మజ్దూర్లుగా అత్యధికంగా శ్రీరాంపూర్ నుంచి 662 మంది ఉద్యోగోన్నత పత్రాలను పొందారు. రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లి లో 467 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు. మందమర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పున జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు

### ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును

# క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం

■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిది,:** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పై ఆర్ ఓ అడ్డు కూలీల ఏరియాలో సింగరేణి సంస్థ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తొలగించాల్సిందిగా బానోత్ హరి చేసిన దరఖాస్తును పరిశీలించి, తగు చర్యలు నిమిత్తమై మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెం కు ఎండార్స్ చేశారు.లక్ష్మీదేవి పల్లి మండలం హార్య తండా గ్రామం లో నివసిస్తున్న జాటోత్ సామకు సర్వేనెంబర్ 123 /ష లో గల తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టే క్రమంలో అదే గ్రామానికి చెందిన మీరా రాజా మరియు అజ్మీర రవి అనేవారు ఆ ఇంటి స్థలం మీద నకిలీ దస్తావైజులు సృష్టించి, ఇంటి నిర్మాణాన్ని దాడి చేసి అడ్డుకుంటున్నారని, చంపుతామని బెదిరిస్తున్నారని తగిన న్యాయం చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామంలో నివసిస్తున్న చీమల లావణ్య బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసి ఉన్నానని, కులాంతర వివాహం చేసుకుని, భర్త నుంచి విడిపోయి ఒంటరి మహిళగా జీవనం సాగిస్తున్నానని, ఇద్దరు పిల్లలతోజీవన్ జీవనం సాగించడం కష్టతరంగా మారినందువల్ల జిల్లా పరిధిలో వైద్య శాఖలో ఉపాధి కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.లక్ష్మీదేవి పల్లి మండలం మాదిగప్రోలు గ్రామం లో నివసిస్తున్న చీమల విజయ తన భర్త అనారోగ్య కారణంగా ఏడు సంవత్సరాల క్రితం మరణించాడని, తన కుమారులు ఎవరు పట్టించుకోవట్లేదని, అనారోగ్యం తో కూలి పని చేసుకోలేని స్థితిలో ఉన్నానని, వితంతు పెన్షన్ కు పలుమార్లు దరఖాస్తు చేసిన మంజూరు కాలేదని, తన వితంతు పింఛన్ మందులు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేయడం జరిగింది. ఇల్లందు ఇందిరా నగర్ వాసి 2020 సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో ఎడమ చేయి పూర్తిగా కోల్పోయానని, కుటుంబ పోషణ కొరకు ఏదైనా చిన్న ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.



# మహిళల శ్రమ దోపిడి చేస్తున్నారు









**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :**ప్రియ మిత్రులారా, అందరికి నమస్కారములు అంటూ బృంద కరత్ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఐద్వా మహాసభకు అభినందనలు, మహిళల హక్కులకోసం కష్ట పడి చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేశారుతెలుగు రాదు కానీ నా హృదయం మీతోనే ఉంది అన్నారు. మోడీ ప్రభుత్వం పై మూడేళ్లు పోరాడారు. త్యాగం చేసారున్నారు. ప్రధాని మోడీ ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉన్న త్రిశూలం అని ఏద్దేవా చేశారు. సోమవారం ఆమె ఐద్వా రాష్ట్ర మహాసభ సందర్బంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహిళల శ్రమను దోపిడీ చేస్తున్న మనువాదం, పెట్టుబడిదారీ విధానాలపై పోరాటాలు కొనసాగించాలని ఐద్వా జాతీయ సీనియర్ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ పిలుపునిచ్చారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వారాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భారీ మహిళా బహిరంగ సభలో బృందాకారత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్రిశూల్ విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. ఆ విధానాలు ఏవ్వింటంటే ఒకటి పెట్టుబడి దారి కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు, రెండోది మతోన్మాద భావజాలం ఇది లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకమైన ది.మూడవవిధానం మహిళలను తిరోగమనభావజాలం వైపు నడిపించే మనువాద సిద్ధాంతం. ఈ మూడు త్రిశూల విధానాలను అనుసరించడం ద్వారా బిజెపి ప్రభుత్వం మహిళా హక్కులపై ముప్పేట దాడి చేస్తున్నది. దేశంలో ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్ అధిపతులకు 40 శాతం సంపదను శాసిస్తున్నారని సంపద ఒక వైపే పోగుపడటం ద్వారా అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఇందుదుకు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న త్రిశూల విధానాలే కారణమని బృందాకారత్ దుయ్యబట్టారు. పురుష ఆదిక్యా సమాజంలో మహిళలను తిరోగమన భావజాలం వైపు బిజెపి నడిపిస్తుందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు, సంపన్నులకు 40 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించిందని కానీ అదే ప్రభుత్వం దేశంలోని వితంతువులు, ఒంటరి మహిళలు అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఒక్క పైసా కూడా బడ్జెట్ కేటాయించకుండా మొండి చేయి చూపించిందని అందుకనే ఈ ప్రభుత్వం పెట్టుబడిదారుల ,కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే ప్రభుత్వముగా బృందా కారత్ పెర్కొన్నారు. దేశంలో మహిళల యొక్క శ్రమ ద్వారా అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లో49 శాతం వాటాలను ప్రైవేట్ పరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని దీని ఫలితంగా వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు .సింగరేణి ఓపెన్ ఉపరితలగనుల కోసం గిరిజనులు, దళితుల నుంచి పెద్ద ఎత్తున భూ సేకరణ జరుగుతుందని దీనికి సరైన నష్టపరిహారాలు అందించట్లేదని పేర్కొన్నారు. మణుగూరు ప్రాంతంలో గిరిజనుల నుంచి మూడుసార్లు సింగరేణి భూములు గుంజుకుని వారిని నిర్వాసితులు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో దళితులు ఆదివాసీలు మహిళలు ఈ దేశ పౌరులు కాదా?అని కేంద్ర ప్రభుత్వాన్ని బృందాకారత్ ప్రశ్నించారు. దేశ సంపదను, భూములను ఆదివాసీల నుంచి దళితుల నుంచి గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళా వ్యతిరేకమైందని ,మహిళా హక్కులకు వ్యతిరేకమైందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారిలో 95 శాతం మంది మహిళలు ఉన్నారని వారు రోజుకి 3,000 కిలోల మట్టిని మోసినందుకు రూ.250 ఇస్తున్నారని ఈ రకమైనటువంటి దోపిడీ ఆమోదించదగింది కాదని పేర్కొన్నారు. ఆన్లైన్ మస్టర్ పేరుతో తంబులు పడక వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. మోడీ చెబుతున్న డిజిటల్ ఇండియాలో ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు వచ్చే అవకాశం లేదని మరి ఇదెక్కడి డిజిటల్ ఇండియా అని బృందాకారత్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహిస్తున్నారని. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని కాంగ్రెస్ హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని ఇళ్ల స్థలాలు లేని ఇల్లు లేని మహిళలందరికీ స్థలాలు పక్కా గృహాలు అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి పాలనలో 65 వేల మంది మహిళలు వరకట్న హత్యలకు గురయ్యారని వీరిలో అత్యధిక మంది హిందూ మహిళలని వీరిని హత్య చేసింది కూడా హిందువులేనని పేర్కొన్నారు. హిందూ మతం కోసమే ఉన్నామని చెప్పుకునే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులకు వరకట్న సమస్యపై పోరాడే దమ్ము ఎందుకు లేదని ప్రశ్నించారు. వరకట్న హత్యలకు గురవుతున్న వారు హిందువులు కాదా?భారతీయులుకాదా? అని ప్రశ్నించారు. మనువాద బీజేపీ విధానం మహిళల సమానత్వానికి వ్యతిరేకమైందని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న వర్కట్ల హత్యలు అత్యాచారాలు వేధింపులపై మోడీ అమిత్ షా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్తులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు హింసను బిజెపి మతకోణంలో ఆలోచిస్తుందని ఒక మతానికి చెందిన వారే మహిళల మీద హింసకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తూ మైనారిటీల మీద దాడులు చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రతి గంటకు 50 మంది మహిళలపైఏదో ఒక రూపంలో హింస జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు 88 మంది మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని వీటన్నిటిని మత భావజాలం దృష్టితోనే బిజెపి చూస్తుందని పేర్కొన్నారు. బిజెపి పాలనలో మహిళలపై నేరాలకు 28 శాతం పెరిగాయని తెలిపారు. వీటన్నిటిని పరిశీలిస్తే బిజెపి పాలనలో మైలిక రక్షణ ఉండదనేది అర్థమవుతుందని బృందాకా పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న వరకట్న హత్యలను హింసను సమర్థించటమేనా బీజేపీ ఆర్ఎస్ఎస్ చెప్తున్న దేశభక్తి, జాతీయవాదమని బృంధాకారత్ నిలదీశారు. దేశంలో ధరల పెరుగుదల తీవ్రస్థాయిలో ఉందని ఆహార భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వంటగదిలో ఉల్లిగడ్డలు కొస్తే కన్నీళ్లు వచ్చేయని ఇప్పుడు మార్కెట్లో ఉల్లిగడ్డలను దూరం నుండి చూస్తేనే ఆ ధరకే కన్నీళ్ళు వస్తున్నాయని పేర్కొన్నారు. ధరల పెరుగుదల ప్రజల ఆహార భద్రతకు ప్రధానమైన సమస్యగా మారిందని దీనిపై పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. కేంద్రం ధరలనియంత్రను వదిలేసి కార్పొరేట్ మార్కెట్ శక్తులపై ఆధారపడిందని దీనివల్ల ప్రజలపై ఆర్థికంగా దోపిడీ జరుగుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వంకోసం ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటాలన్నీ మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలను త్రిశూల సిద్ధాంతాన్ని దేశం నుండి తరిమేయటానికి పోరాటమే మార్గమని పోరాటం తప్పకుండా విజయం సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు. మోటూరి ఉదయం, లీల సుందరయ్య, మల్లు స్వరాజ్యం చిట్యాల ఐలమ్మ, మానికొండ సూర్యవతి వంటి త్యాగదనుల యొక్క పోరాట వారసత్వాన్ని ఐద్వా పునికి పుచ్చుకొని మనువాద భావజాలం పైన, పెట్టుబడిదారీ విధాన దోపిడీ పైన తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.కొత్తగూడెంలో కదం తొక్కిన మహిళ లోకం భారీ ప్రదర్శన నిర్వహించిన ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సందర్భంగా కొత్తగూడెం పట్నంలో పాత బస్సు డిపో నుండి సూర్యోదయ ప్యాలెస్ వరకు మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాదిమంది మహిళలు ఐద్వా జెండాలను చేత బూని మహిళలపై హింసారికట్టాలి,మహిళలకు సమానత్వం కల్పించాలి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు అమలు చేయాలి. ధరలు నియంత్రించాలని ,మద్యపానం నియంత్రించాలి. ప్రభుత్వ విద్యా వైద్యం పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి, జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి, జాతీయ ఉపాధ్యక్షురాలు సుదా సుందర రామన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షరాలు అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు టి జోతి, బుగ్గ పెట్టి సరళ, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి, ఎం జ్యోతి, తదితరులు ర్యాలీ అగ్రభాగంలో నడిచి ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం సూర్య ప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. మహిళా ప్రదర్శనలో ఆకట్టుకున్న కళారూపాలు ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో మహిళా కళారూపాలు ఆకట్టుకున్నాయి. భద్రాచలం ఆదివాసి సంస్కృతిని ప్రతిబింబించే రేలా డోలు కొయ్యల నృత్యం .అశ్వారావు పేట నుంచి వచ్చిన డప్పులనుత్యం, లక్ష్మీదేవి పల్లి మండలం నుంచి వచ్చిన కోలాట కళారూపాలు, ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ఎర్రటి ఎండను లెక్కచేయకుండా మహిళా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు కొత్తగూడెం పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించడంతోపాటు, ప్రదర్శనలో పాల్గొన్న వేలాదిమంది మహిళలను ఉత్సాహపరిచాయి.ధరల పెరుగుదల పై సమరశీల పోరాటాలు చేస్తాం ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలపై దేశవ్యాప్తంగా సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలను బలపరచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ లే విజ్ఞప్తి చేశారు .ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ధర ల పెరుగుదల, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు, మహిళలపై హింస వంటి కీలకమైన సమస్యలను పరిష్కారం చేయటంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా ప్రజల దృష్టిని బిజెపి ,ఆర్ఎస్ఎస్ మళ్లిస్తున్నాయని విమర్శించారు. వాస్తవ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని పేర్కొన్నారు .నిత్యవసర సరుకులు ధరల పెరుగుదల ప్రజల ఆహార భద్రతకు పెను సవాలుగా మారిందని పేర్కొన్నారు. విపరీతంగా పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు ముఖ్యంగా కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళల్లో పోషకాహారం తినే శక్తి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల యొక్క అభివృద్ధి ద్వారానే దేశం యొక్క అభివృద్ధి ఆధారపడి ఉందని అందుకే మహిళా సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేస్తున్న పోరాటాలను బలపరచాలని మరియం ధావలే విజ్ఞప్తి చేశారు.మద్యం ,మత్తు పదార్థాలు నియంత్రించాలి. మద్యపానం నియంత్రణ చేపట్టాలని, మత్తు పదార్థాలను నియంత్రించడంలో కఠినంగా ప్రభుత్వాలు వ్యవహరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు బొగ్గవీటి సరళ డిమాండ్ చేశారు .ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. మద్యాన్ని ప్రభుత్వాలు ఆదాయం వనరుగా చూస్తున్నాయనిఅన్నారు. మధ్యం ఏరులై పారటం మూలాన కుటుంబ వ్యవస్థ మొత్తం చిన్న విన్నమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .పురుషుల్లో ఇప్పటికీ అత్యధిక భాగం సంపాదనలో మద్యానికే ఖర్చు చేస్తున్నారని ఇంకా మధ్యాహ్నం ఏరులై పారించడం ద్వారా మహిళలని ,యువతలను కూడా మద్యం తాగటానికి ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అనే విధంగా ప్రభుత్వ చర్యలు అనుమానం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మా దకద్రవ్యాలు, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వ్యాపారం సాగుతుందనిఅన్నారు. వేలకోట్ల రూపాయలు వ్యాపారానికి రాష్ట్రంలో యువత బలైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని అమలు చేయాలని యువతను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మద్యం మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఐద్వా పోరాడుతుందని పేర్కొన్నారు.మహిళా పోరాటాలకు అండగా ఉంటాం.మాజీ ఎంపీ మీడియం బాబురావు రాష్ట్రంలో మహిళా సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు అండగా ఉంటామని భద్రాచలం మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఎం రాష్ట్ర నాయకులు డాక్టర్ మీడియా బాబురావు పేర్కొన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర నాలుగవ మహాసభ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ మీడియా బాబు రావు మాట్లాడారు. వ్యవసాయం, సేవ, పారిశ్రామిక రంగాల్లో మహిళల శ్రమ కీలకంగా ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో తమ శ్రమ ద్వారా దేశానికి అన్నం పెడుతున్నది మహిళే అని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం తదితర సేవా రంగాల్లో మహిళల శ్రమ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. మహిళల శ్రమను గుర్తించటం, గౌరవించడం, వారి శ్రమకు తగిన ప్రతిఫలాన్ని అందించవలసిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని పేర్కొన్నారు. స్త్రీ, పురుష అసమానతలను మనువాద భావజాలం పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఒకే రకమైన పని చేస్తున్నప్పటికీ స్త్రీలకు పురుషులకు ఇచ్చే వేతనాల్లోనూ, గౌరవంలోనూ అసమానతలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల సమానత్వం సాధన కోసం ఐద్వా చేస్తున్న పోరాటాలు విజయవంతం కావాలని, ఆ పోరాటాలకు అండగా ఉంటామని డాక్టర్ మీడియా బాబురావు పేర్కొన్నారు.ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లాడుతాం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుతామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లి లక్ష్మి తెలిపారు. రాష్ట్ర మహాసభలు సందర్భంగా అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో మహిళలకు, వ్యవసాయ కూలీలకు నగదు పంపిణీ చేస్తామనే పథకాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. టిఆర్ఎస్ పాలనలో ఇల్లు ,ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు నిర్వహించామని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ ఇల్లు ,ఇళ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం చేసిందని అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్న ఇల్లు ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినంతమాత్రాన మహిళలు అభివృద్ధి సాధించినట్లు కాదని పేర్కొన్నారు. ఉచిత బస్సు పేరుతోటి చాలా గ్రామాలకు, అనేక ప్రాంతాలకు బస్సు సర్వీసులను తగ్గించారని పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూసి సుందరీ కరణ, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యల ద్వారా పేదల ఇళ్లను అన్యాయంగా ప్రభుత్వాలు కూలిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించి పేద, మధ్యతరగతి ప్రజలు కష్టపడి నిర్మించుకున్న ఇండ్లకు ప్రత్యామ్నాయాలను చూపించకుండా, నష్టపరిహారాలు చెల్లించకుండా సుందరీకరణ పేరుతోటి సామాన్యుల ఇళ్లను కూల్చివేయడానికి ఖండిస్తున్నామని పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణ వల్ల నష్టపోతున్న పేదల తరపున ఐద్వా పోరాడుతుందని మల్లు లక్ష్మి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి మహాసభల అనంతరం పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## 8.20 ఎకరాల భూమి దేవదాయశాఖకు బదిలీ

### ముగిసిన జాతర ఆదాయం లెక్కింపు



**కారేపల్లి,నవభూమి,అక్టోబర్21 :** కోటమైసమ్మ ఆలయ ఆస్తులు, ఆదాయంపై దేవదాయశాఖదే పూర్తి అజమాయిషి ఉంటుందని, దాని నిర్వాహణ ఈవో చూచుకుంటారని కోటమైసమ్మ ఆలయ ధర్మకర్త పర్సా ట్రస్టీ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు అన్నారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు కలిసి డాక్టర్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడూ కొందరు అవగాహన లేక ఆలయ నిర్వాహణపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2006 సంవత్సరంలో తాము 8.20 ఎకరాల భూమిని దేవదాయశాఖకు బదిలీ చేసినట్లు తెలిపారు. ఆస్థలంలో జాతర సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాలు, వాహన పూజలు పైకం దేవదాయశాఖకు చెందుతుందన్నారు. ఎండోమెంట్ చట్టాలు, ఆలయ ఆస్తులపై సమాచారం తెలియని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది ఆక్షేపనీయమన్నారు. ఆలయం ప్రాంగంలోని నిర్మించిన అన్ని సత్రాలు, కళ్యాణమండపాల ద్వారా వచ్చే ఆదాయం ఎండోమెంట్ ఖాతాలో జమ చేస్తున్నారన్నారు.లిముగిసిన జాతర ఆదాయ లెక్కింపు శ్రీకోటమైసమ్మ తల్లి జాతర ఆదాయ లెక్కింపు సోమవారం తో ముగిసినట్లు ఈవో కే.వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ ఏడాది హుండి, దుకాణాలు వేలంపాటలు ద్వారా రూ.27.18 లక్షలు వచ్చినట్లు తెలిపారు, గతేడాది కంటే రూ.91,212 అధికంగా వచ్చినట్లు తెలిపారు. వేలం పాటల ద్వారా వచ్చే ఆదాయం ఈ ఏడాది తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సంగ్రహణాత్మక పరీక్షలు ప్రారంభం

**కొత్తగూడెం-నవభూమి :** జిల్లాలోని 1-10వ తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకనం (ఎస్ఏ-1) పరీక్షలు నేటినుంచి ప్రారంభంకానున్నాయి.జిల్లా పరీక్షల బోర్డు (డీసీఈబీ) అధికారులు ఈ నెల 14వ తేదీన షెడ్యూలును విడుదల చేసిన విషయం తెలిసిందే. సంబంధిత ప్రశ్నపత్రాలను జిల్లా కేంద్రం నుంచి మండలాలు, అక్కడ్నుంచి పాఠశాలలకు ఇప్పటికే చేరుకున్నాయి. ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూర్బాగాంధీ బాలికా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలతో పాటు ప్రైవేటు విద్యాలయాల్లో ఏస్ఏ-1 పరీక్షలు 21న మొదలై 28వ తేదీ వరకు జరుగుతాయి. గతేడాది ఆరు పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది సైన్స్‌లో రెండు పేపర్లు ప్రవేశపెట్టారు. 7, 9వ తరగతుల వారికి మ.1.15- సా.4 గంటల మధ్య, మిగతా వారందరికీ ఉ.9.15 నుంచి మ.12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి.డీఈవో ఆదేశాలతో పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు ప్రభుత్వం అందజేసే ప్రశ్నపత్రాలతో నిర్వహించేలా అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఆదేశాలిచ్చాం. నవంబరు 2న ఫలితాలు వెల్లడించి 16వ తేదీన తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించేలా చూస్తాం.



# సింగరేణిలో గుజరాత్ కంపెనీలు

- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందాకరత్
- తగ్గుతున్న సింగరేణి కార్మికులు పెరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికులు
- మూడవసారి నిర్వాసితులుగా కొండాపురం ప్రజలు







**మణుగూరు అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి :** మణుగూరు ఉపరితల గనులలో ప్రైవేట్ కంపెనీలన్నీ గుజరాత్ రాష్ట్రానికి చెందినవని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎంపీ బృందాకరత్ తెలిపారు సోమవారం మణుగూరు ఉపరితల గనులలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఓసీ-2 పని ప్రదేశాలను పరిశీలించారు. స్థానిక సింగరేణి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుర్గా, మహాలక్ష్మి, వి బి ఆర్, ఎంఐ పిఎల్ కంపెనీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడవసారి నిర్వాసిత గ్రామంగా మారనున్న కొత్త కొండాపురం గ్రామ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లన్నీ కూడా 50 ప్రైవేటు 50 సింగరేణి కలసి ఓబి, బొగ్గును వెలికి తీస్తున్నాయని అన్నారు ఉపరితల గనుల వలన వేలాది ఎకరాలు ప్రభుత్వ, అటవీ భూములు ధ్వంసం అయ్యాయి అని అన్నారు. 1991 తర్వాత ప్రైవేటీకరణ వేగం విపరీతంగా పెరిగిందన్నారు సింగరేణి సంస్థలలో స్థానిక భూనిర్వాస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయి ఉద్యోగులు రాక ఎస్సీ ఎస్టీ మరి పేద ప్రజలు వేలాది మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ఆదివాసి చట్టాలను ఫిఫ్త్ షెడ్యూల్డ్ అమలు చేయకపోవడం వలన ఈ ప్రాంత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గిరిజన చట్టాలు మరియు ఫిఫ్త్ షెడ్యూల్ కూడా అమలు చేయలేదన్నారు. గిరిజనులను సింగరేణి సరైన నష్టపరిహారం ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం మణుగూరులో అన్ని ఉపరితల గనుల్లో గుజరాత్ కు చెందిన కంపెనీలు మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 80 శాతం కార్మికులు ఓబి కంపెనీలలో పని చేస్తున్నారని వారికి సరైన సౌకర్యాలు లేక అధిక పని గంటలు పనిచేస్తున్నారని దాని కారణంగా ఒత్తిడి గురై తీవ్ర ఆందోళనకు చెందుతున్నారు. ఒక్క రూములో సరైన వెలుతురు గాలిలేని రూములలో బంధించి ఉంచుతున్నారని అన్నారు. వెంటనే కార్మిక చట్టాల అమలు చేయాలన్నారు స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కొత్త కొండాపురం భూ నిర్వాసిత గ్రామాన్ని పరిశీలించారు మొదటిసారి నిర్వాసితులైనప్పుడు ఎకరానికి 3,500 ఇచ్చారని తెలిపారు. ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చారని తెలిపారు. రెండోసారి మణుగూరు ఓసి కారణంగా కొండాపురం గ్రామం రెండోసారి సరైన ప్యాకేజీ అందక చాలామంది భూములు కోల్పోయారని తెలిపారు. మూడోసారి సైతం మా భూములు కోల్పోతున్న మాకు సరియైన న్యాయం జరగట్లేదని మాకు ఓబి కంపెనీల్లో ఉద్యోగాలతో పాటు మెరుగైన ప్యాకేజీ ఇస్తే బాగుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు మా పోడు భూముల సైతం గుంజుకున్నారని తెలిపారు సిపిఎం పార్టీ భూ నిర్వాసితులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైద్రాబాద్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, సింగరేణి కాలరీ స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, నెల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# జనవరి కల్లా.. జలకాలాట

**ఇల్లెందు-నవభూమి :** ఇల్లెందు పట్టణ వాసులకు వచ్చే జనవరి కల్లా కొత్తగా ఈత కొలను అందుబాటులోకి రానుంది. చాలామంది చిన్నారులు పట్టణ సమీపంలోని వాగులు, చెరువుల్లో ఈత సాధనకు వెళ్లి ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు. మరోవైపు పట్టణంలో అధునాతన క్రీడా సదుపాయాలు అందని ద్రాక్షగా మారాయి. ప్రస్తుతం సింగరేణి ఆధ్వర్యంలో వైసీవో క్లబ్‌లో మాత్రమే ఈతకొలను అందుబాటులో ఉంది. ఇక్కడకు కేవలం సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులను మాత్రమే అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో పురపాలక సంఘం చొరవచూపి పట్టణ ప్రజల కోసం ఈత కొలను నిర్మిస్తోంది.ఎక్కడ? ఇల్లెందు చెరువుకట్ట వద్దనున్న పార్కులో జిల్లా మినరల్ ఫండ్(టీ) నిధులు రూ.కోటితో స్విమ్మింగ్ పూల్ నిర్మించాలని పురపాలకం నిర్ణయించింది. ఈ పనులకు గత నెలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ వెంటనే సివిల్ పనులను చేపట్టారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ వారికి నిర్మాణ బాధ్యత అప్పగించారు. కొలను, రహదారి, స్త్రీ, పురుషులకు వేర్వేరు స్నానపు గదులు, మరుగుదొడ్లు, షవర్లు నిర్మించనున్నారు.'ఈత కొలనును 36 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నాం స్త్రీ, పురుషులు,



చిన్నారులు వేర్వేరుగా వినియోగించేకునేలా ఏర్పాట్లు ఉంటాయి. వచ్చే ఏడాది జనవరికల్లా అందుబాటులోకి వచ్చేలా పనులు పర్యవేక్షిస్తున్నాం' అని పీఆర్ ఈఈ ఎస్.శ్రీనివాస్ చెప్పారు.'పట్టణ వాసుల ఈత సాధన, విహారం కోసం అధునాతన వసతులతో ఈత కొలను నిర్మిస్తున్నాం. ఈత నేర్చుకోవాలనే సరదా ఉన్న పెద్దలు, చిన్నారులు ఈ వసతిని సద్వినియోగం చేసుకునేలా పురపాలకం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తిచేయిస్తాం. పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నాం' అని ఛైర్మన్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు.

## జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక

### రాష్ట్ర అధ్యక్షులుగా మెండి భాస్కర్





**బూర్గంపాడు అక్టోబర్ 21 నవభూమి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం వేపలగడ్డ గ్రామంలో నూతనంగా జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్స్ అధ్యక్షులు మెండి భాస్కర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆదివాసులు వెనుకబడ్డ సంగతి అందరికీ విదీతమే, ఆదివాసులు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తూ ఆకు అలమతింటూ జీవనం సాగిస్తుంటారు. పేదరికం గిరిజన ప్రజల పట్ల ఒక శాపంగా మారిందని, అక్షరాస్యతకు ఆమడ దూరంలో ఉంటూ వెనకబడిన తరగతులుగా గిరిజనులు తరతరాలుగా అభివృద్ధిని నోచుకోకుండా చెట్టుకొకరు, పుట్టకొకరుగా ఉంటూ జీవితం గడిపేస్తుంటారు. గిరిజనులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆదివాసి గిరిజన పాస్టర్స్ వేపలగడ్డలో ఐక్యవేదికగా ఏర్పాటు చేసుకొని గిరిజనుల ఐక్యతనుచాటారు. ఇటీవలే కొంతకాలంగా క్రిస్టియన్ చర్చిలపై మరియు పాస్టర్స్ పై భౌతికంగా జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెండి భాస్కర్,ఉపాధ్యక్షులు గట్టుపల్లి తిమోతి (ములుగు), సెక్రెటరీ కొండ్రు శ్యాంబాబు (దమ్మపేట), జాయింట్ సెక్రెటరీ కె బాబురావు అదిలాబాద్,ట్రెజరర్ కంగాల పౌలు చర్ల,కమిటీ మెంబర్స్ తాటి మహేష్,మడకం ప్రసాద్, ఉబ్బ.ఇస్సాక్, తాటి నతనీయేలులను ఈ సందర్భంగా అభినందించారు. నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర కమిటీ పాస్టర్స్ ఐక్యవేదికకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక నాయకులు, అధ్యక్షులు కురసం నిరీక్షణ రావు,సెక్రెటరీ మడవి ఎలీషా, నూప సామ్యేల్రాజు, మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుమెండి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లోజి జయమ్మకు ఎంపీ రవిచంద్ర నివాళి

**కొత్తగూడెం అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి ,:** సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ ఇటీవల చనిపోగా ఆమె కుటుంబ సభ్యులను సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. హేమచంద్రాపురంలోని ఆమె నివాసానికి వెళ్లి తనయులు దేవరాజ్, శ్రీనివాస్ ఇతర కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.




### పిడిఎస్‌యు ఏర్పడి 50 వసంతాలు నిండిన సందర్భంగా

# ఖమ్మంలో అర్ధ శతాబ్ది ఉత్సవ సభ

### అమరుల స్థూపం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన












**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్21:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) ఏర్పడి 50 ఏళ్లు నిండిన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి రికాబ్ బజార్ స్కూల్ వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రికాబ్ బజార్ స్కూల్ లో జరిగిన పి.డి.ఎస్.యు అర్థ శతాబ్దోత్సవ సభలో ముఖ్య వత్తగా పి.డి.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్(పిపి) హాజరై మాట్లాడుతూ 1972 ఉస్మానియా యూనివర్సిటిలో కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ పి.డి.ఎస్.యు 50 ఏళ్ల కాలంలో విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందని,అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందనీ అన్నారు.పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమంలో జెసిఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, స్నేహలత, మారోజు వీరన్న, రమణయ్య, సాంబయ్య, మధుసూదన్ రాజ్ లాంటి ఎందరో విప్లవ వీర కిశోరాలు తమ విలువైన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. దోపిడీ ,పీడన లేని సమసమాజం కోసం, శాస్త్రీయ విద్యాసాధన కోసం పి.డి.ఎస్.యు సుదీర్ఘకాలంగా పోరాడుతుందని కొనియాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి 50 వసంతాలు నిండిన సందర్భంగా అక్టోబర్ 24న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్దోత్సవ సభ రెండు తెలుగు రాష్ట్ర కమిటీల విద్యార్థి ప్రతినిధులతో పాటు పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన పూర్వ విద్యార్థులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు . కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ ప్రణయ్ మరియు సిపిఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, పి.డి.ఎస్.యు పూర్వ విద్యార్థి నాయకులు సారంగపాణి, కోల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రుపాలెంలో శాతవాహన ఎక్స్ ప్రెస్

# నిలుపుదలకు కిషన్ రెడ్డి హామీ

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 21 :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన ఎక్స్ప్రెస్ నిలుపుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి (కట్టలేరు) హనుమంతరావు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని నల్లకుంట,పద్మ కాలనీ, హిమాయత్ నగర్ కు చెందిన బిజెపి నాయకులు పాటిబండ్ల వినయ్ కుమార్,గుడ్లవల్లేటి లక్ష్మీనారాయణ,వేమిరెడ్డి వెంకటరెడ్డి,రామిరెడ్డి, అన్వర్,రాజ్ కుమార్, సామ్యూల్ తదితరులు సోమవారం వినతిపత్రం అందించారు. కట్టలేరు హనుమంతరావు ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ గురించి మంత్రికి వివరిస్తూ నాలుగు శతాబ్దాలుగా ఈ రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణికులు సేవలు అందుకుంటున్నారని, సరైన సౌకర్యాలు ఇక్కడ లేవని ప్రయాణికులు ఎన్నో కష్టాలు పడుతున్నారని వివరించారు. 26 సంవత్సరాల క్రితం మధిరలో ఆనాటి కలెక్టర్ గిరిధర్ సహకారంతో డాక్టర్ వాసిరెడ్డి రామ నాథం,డాక్టర్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి,డాక్టర్ జయ చంద్ర రెడ్డి,పూతంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మీతో కలిసి శాతవాహన ఆపిన విషయాన్ని కిషన్ రెడ్డికి గుర్తు చేశారు. మంత్రికిషన్ రెడ్డికి స్వయంభు జమలా పురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గురించి, తక్కెళ్ళపాడురాజరాజేశ్వరి దేవి ఆలయం గురించి హనుమంతరావు వివరించారు. ఈ రైలు ఎర్రుపాలెంలో ఆగటం వలన ఖమ్మం,వరంగల్, హైదరాబాద్ ప్రయాణి కులకు,విజయవాడ, నెల్లూరు,గుంటూరు, తిరుపతి వెళ్లడానికి కనెక్షన్ రైలుగా ఇది ఉపయోగ పడు తుందని తెలిపారు. డిగ్రీ,పీజీ విద్యార్థులకు, వైద్య సేవలకు వెళ్లే వారికి ఇది సౌకర్యంగా ఉంటుంద న్నారు. ఎర్రుపాలెంలోహాల్టును తమరు ప్రారంభించి బిజెపి పార్టీ ప్రతిష్ట పెంచాలని పాటిబండ్ల లక్ష్మీనారాయణ,వెంకట రెడ్డి,రామిరెడ్డి,అన్వర్, రాజ్ కుమార్ మంత్రిని కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందించి రైల్వే జిఎం కు లెటర్ రాయాలని తన పిఎ కు ఆదేశాలిస్తూ జిఎంను తనతో మాట్లాడించాలని ఆదేశించారు.

